నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 07 జనవరి 2025 | పేజీలు 8

అనుమతుల మేరకే

# భవన నిర్మాణాలు చేపట్టండి

## కమిషనర్ సూర్యతేజ

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనుమతుల మేరకే భవన నిర్మాణాలు చేపట్టాలని, అతిక్రమించిన వాటిని తప్పని సరిగా తొలగిస్తామని కమిషనర్ సూర్యతేజ ప్రజలకు తెలిపారు.



వివరాలు 2లో

## వేమిరెడ్డిని కలిసిన కార్పొరేటర్లు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ కార్పొరేటర్లు, టీడీపీ సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరపాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిని వారి నివాసం వద్ద సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు సిటీ రాజకీయాలపై సుదీర్ఘంగా కాసేపు చర్చించుకున్నారు. త్వరలోనే నెల్లూరు నగరంలో అందరిని ఒక తాటిపై నడిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.



పదవులు శాశ్వతం కాదు..


# ప్రజా సేవే ముఖ్యం

## మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

ఎవరికైనా పదవులు శాశ్వతం కాదని, ప్రజాసేవే ముఖ్యమని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. తన హయాంలో నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలను వివరించారు. నెల్లూరులోని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశానని, ఆత్మకూరులో 100 పడకల ఆసుపత్రి, రెండు రెవెన్యూ డివిజన్లతో పాటు జిల్లాలో రెండు మున్సిపాలిటీల స్థాపనలను ఆయన ప్రస్తావించారు. నేనూ ముఖ్యమంత్రి హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీ, ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. పదవులు పొందడం, కోల్పోవడం నుదుటి రాతే తప్ప.. మన చేతుల్లో లేదని, పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని ఆయన అన్నారు. తనకు ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే సీటు ఇవ్వబోతున్నారన్న ప్రచారాన్ని ఖండించారు. తన హోదాకు తగిన ప్రశ్నలు అడగాలని సూచించారు. 'జీవితంలో ఏ పదవి శాశ్వతం కాదు.. కేవలం 'మాజీ' అనేది మాత్రమే శాశ్వతం' -మిగతా 2లో

## మాజీ సీఎం 'నల్లారి'ని కలిసిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరుకు విచ్చేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌ను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మంత్రి ఆనం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారిరువురు పలు అంశాలు చర్చించారు. కార్యక్రమంలో ఆనం సోదరుని కుమారుడు ఆనం రంగ మయూర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నెల్లూరులోని ఆయన స్వగృహంలో కలిశారు. అనంతరం మంత్రితో మాట్లాడుతూ.. కొండబిట్రగుంట, ఇతర దేవస్థానాల్లో చేపట్టవలసిన పలు కార్యక్రమాలను ఆయన వివరించారు. కావలి నియోజకవర్గంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై సహకారం కావాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

## శేషయ్యపై తప్పుడు కేసు బనాయించారు

ఏఎస్పీకి కాకాణి ఫిర్యాదు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మాజీ జెడ్పీటీసీ వెంకట శేషయ్యపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారంటూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జిల్లా ఏఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పుడు కేసులు పెట్టారంటూ ఆధారాలతో సహా ఏఎస్పీ సౌజన్యకు అందజేశారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని -మిగతా 2లో

## యువకుడి దారుణ హత్య

కొండాయపాలెంలో ఘటన

కేసు నమోదు చేసిన సీఐ శ్రీనివాసులు రెడ్డి



అభిషేక్ (22)

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

చిన్నపాటి వివాదం చిలికి చిలికి ముదిరి ఒక యువకుడి ప్రాణం పోయేలా చేసింది. నెల్లూరు వేదాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాయపాలెం వద్ద సోమవారం తెల్లవారుజాము సమయంలో గంటా అభిషేక్ (22) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వేదాయపాలెం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. గంటా ఉదయ్ కుమార్, గంటా అభిషేక్‌లు అన్నదమ్ములు. వీరి నివాసం పక్కనే గంప దాసు, అతని కుటుంబ సభ్యులు నివసిస్తుంటారు. మద్యానికి బానిసైన దాసు తరచూ వీధిలో గట్టిగట్టిగా కేకలు వేస్తూ ఉంటాడు. ఈ కోవలోనే ఆదివారం అర్ధరాత్రి బిగ్గరగా కేకలు -మిగతా 2లో

## అబ్దుల్ అజీజ్ నివాసంలో పాండిచ్చేరి సీఎం రంగస్వామి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పాండిచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసానికి విచ్చేశారు. ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా అజీజ్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అనంతరం అల్పాహారం సేవించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ.. పాండిచ్చేరి సీఎంతో తనకు సాన్నిహిత్యం ఉండటం వల్ల తనను అభినందించేందుకు వచ్చారని అజీజ్ తెలిపారు. చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఈ రాష్ట్ర ప్రజల అదృష్టమని, అతని అడ్మినిస్ట్రేషన్ బాగుంటుందని సీఎం రంగస్వామి కొనియాడారని తెలిపారు.

# అనుమతుల మేరకే భవన నిర్మాణాలు చేపట్టండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనుమతుల మేరకే భవన నిర్మాణాలు చేపట్టాలని, అతిక్రమించిన వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని కమిషనర్ సూర్యతేజ ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదా రుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సూచించిన నిర్మాణ నిబంధనల మేరకు, అనుమతించిన వరకు మాత్రమే ఎలాంటి నిర్మాణాలైనా చేపట్టాలని సూచించారు. భవన నిర్మాణ అనుమతులను కేవలం 24 గంటల్లోనే మంజూరు చేస్తున్నామని, నిర్మాణం అవసరమైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. నిబంధనలను, నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, ఆయా నిర్మాణాలను కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు. నగరపాలక సంస్థ భవన నిర్మాణ అనుమతులతో పాటు ఫైర్, విద్యుత్, ఇతర ప్రభుత్వ విభాగాల అనుమతులతో పాటు ప్రధానంగా ఆక్యుపెన్సి సర్టిఫికెట్ లేకుండా వ్యాపార వాణిజ్య వ్యవహారాలకై నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను వినియోగించకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. అలాగే నగరపాలక సంస్థ పరిధిలోని పార్కులను శుభ్రంగా నగర ప్రజలకు ఆహ్లాదముగా ఉండునట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్, అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్‌కుమార్ వారికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కా ర వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777, 0861-2316777 హెల్ప్‌లైన్ నెంబర్లకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల లోపు తెలియజేయాలని కోరారు. విభాగాల వారీగా అడ్మినిస్ట్రేషన్ 2, ఇంజనీరింగ్ 17, హౌసింగ్ 7, పబ్లిక్ హెల్త్ 4, టౌన్ ప్లానింగ్ 14, పెన్షన్ 2.. మొత్తం 46 ఫిర్యాదులను అందుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, సిటీ ప్లానర్ హిమబిందు, డాక్టర్ చైతన్య, సూపరెంటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవులు శాశ్వతం కాదు.. ప్రజాసేవే ముఖ్యం

*(మొదటి పేజీ తరువాయి)*

అని చమత్కరించారు. తగిన సమయంలో బీజేపీ నాయకులుగా ప్రజల ముందుకు వస్తామని, జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన త్వరలోనే జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపరెడ్డి వంశీధర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్, ఆంజనేయ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు యరాబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, ఇండ్ల రాఘవేంద్ర, మండ్ల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు పరుశురాం, దాసరి ప్రసాద్, చిలకా ప్రవీణ్, గుత్తా అశోక్ నాయుడు, ప్రసాద్, పొట్లూరు శ్రీనివాసులు, ముక్కు రాధాకృష్ణ గౌడ్, మల్లీ రవి, పద్మ, చిలకల ప్రవీణ్ రెడ్డి, రాములు, ధనుష్, పిడుగు లోకేష్, ముని తదితరులు పాల్గొన్నారు.

## శేషయ్యపై తప్పుడు కేసు బనాయించారు




*(మొదటి పేజీ తరువాయి)*

ఏఎస్పీని కోరారు. అన్ని ఆధారాలతో కోర్టును ఆశ్రయిస్తామని, అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులందరూ జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాజకీయంగా ఎదుర్కోలేక బీసీ నేతలను టార్గెట్ చేసి జైలుకు పంపుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న ప్రతిఒక్క కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్న విషయం గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పార్వతి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణ హత్య

*(మొదటి పేజీ తరువాయి)*



వేస్తున్న దాసును ఉదయ్ కుమార్ మందలించాడు. ఈ సమయంలో వారి మధ్య మాటమాట పెరిగి స్వల్ప ఘర్షణకు దారి తీసింది. అప్పటికి సద్దుమణిగినట్లు కనిపించినప్పటికీ దాసు తన బంధువులైన శ్రీనివాసులు, శ్రీకాంత్‌లను వెంట పెట్టుకొని వచ్చి మారణాయుధాలతో ఉదయ్ కుమార్, అభిషేకులతో పాటు వారి స్నేహితుడు ప్రవీణ్ కుమా ర్‌పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన అభిషేక్ అక్కడిక క్కడే మృతి చెందాడు. ఉదయ్ కుమార్‌కు స్వల్ప గాయాలు కాగా, తీవ్ర గాయాలపాలైన ప్రవీణ్ కుమార్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికి త్స పొందుతున్నారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న వేదాయపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం శవ పరీక్ష నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్ - ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కా ర వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 247 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 138, మున్సిపల్ శాఖకు సంబంధించి 21, సర్వేకు 17, పంచాయతీరాజ్ శాఖకు 14, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 8 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ, హౌసింగ్ పీడీలు నాగరాజకుమారి, వేణుగోపాల్, ఎస్సీ, బీసీ, ఎస్టీ వెల్ఫేర్ అధికారులు శోభారాణి, వెంకట లక్ష్మమ్మ, పరిమళ, డీటీసీ చందర్, డీఈఓ బాలాజీ రావు, డ్వామా పీడీ గంగా భవాని డీఎంహెచ్ఓ సుజాత, డీసీఓ గుర్రప్ప, ఎలక్ట్రికల్, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ ఎస్ఈలు, పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల ట్రై సైకిళ్ల

## తయారీని ప్రారంభించాలి

దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం పరిధిలో ఉన్న ట్రై సైకిళ్ల కర్మాగారాన్ని తిరిగి పునరుద్ధరించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి ఆధ్వర్యంలో వికలాంగులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నెల్లూరులో ఉన్న ట్రై సైకిళ్ల కర్మాగారం నుంచి ట్రై సైకిళ్లు తయారు చేసి జిల్లాతోపాటు ఇతర జిల్లాల్లోని వికలాంగులకు అందించేవారని, గత కొంతకాలంగా ఇక్కడ తయారీని నిలుపుదల చేసినట్లు చెప్పారు. దివ్యాంగుల కార్పొరేషన్ అధికారులు తమను చులకనభావంతో చూస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా ఇక్కడ సైకిళ్లను తయారు చేయడం లేదని, వెంటనే ట్రై సైకిళ్ల కర్మాగారాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి వికలాంగులకు సహాయం చేయాలని కోరారు. బధిరులు జిల్లా కలెక్టర్‌ను కలసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రైతన్నలకు అండదండగా ఉంటా..

# పాడి పరిశ్రమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా

**మినీ గోకుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల**



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురం మండలం బసినేనిపల్లి పంచాయతీ లోని ఎస్ఆర్ నగర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన మినీ గోకుల షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోమవారం పాల్గొని మినీ గోకులాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. రైతన్నలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పాడి పరిశ్రమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇలాంటి మినీ గోకులాల వలన రైతన్నల జీవన విధానం మెరుగుపడడానికి, వారి కుటుంబ ఆదాయం పెంచుకోవడానికి ఉపయోగపడే విధంగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం బసినేనిపల్లి గ్రామంలో ఆర్ఆర్ దాబా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని దాబాను ప్రారంభించారు. ఆర్ఆర్ దాబా నిర్వాహకు లైనటు వంటి బద్వేలి రమణరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి, దాబా దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మండలం పరిధిలోని పొలంగారిపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గడ్డం వీరాంజనేయులు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఫ్లెక్సీలు తొలగించడం అన్యాయం : నాయకులు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలో అక్కడక్కడ వైసీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఫోటోతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలను తొలగించిన కారణంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్‌లో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ఆదేశాలతో సోమవారం వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను తొలగించడం అన్యాయమని ఫెక్సిలను తొలగించాల్సి వచ్చినప్పుడు నోటీసులు, మా నాయకులకు గాని మాకు సమాచారం తెలపాలి, లేక నోటీసుల ద్వారా తెలపాలి అంతేగాని మాకు కానీ మా పార్టీ వారికి తెలియకుండా ఇలా ఫ్లెక్సీలు తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే అన్ని పార్టీల నాయకుల ఫ్లెక్సీలను ఉంచి మా వైఎస్ఆర్సీపీ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించడం సమన్యాయం కాదని ఎక్కడ ఉన్న ఫ్లెక్సీలు అదే ప్రదేశంలో మరల ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి..పర్యావరణం..

# సాంప్రదాయాల పరిరక్షణే పండుగల పరమార్థం

**కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వేదాయపాలెం, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీ కార్యాలయం నందు సోమవారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా), బ్లాక్ బోర్డ్ మిత్ర మండలి సంయుక్త ఆధ్వర్యంలో సనాతన సాంప్రదాయంలో భాగంగా, ప్రకృతి.. పర్యావరణం.. సాంప్రదాయాల పరిరక్షణే పండుగల పరమార్థం అనే కరపత్రికను సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, భోగి పండుగ నాడు కొంత మంది అకతాయి పిల్లలు భోగిమంటల్లో టైర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు, రబ్బరు వంటి వాటిని వేయడం వల్ల వాటి నుండి వెలువడే రసాయనాలు మన ఆరోగ్యాన్ని తీవ్రంగా నష్టపరుస్తాయని అన్నారు. సాంప్రదాయ ప్రారంభ దినాలలో పాత వస్తువులైన గంప, చాట, చీపురు, మంచం, ఈతాకు, తుంగ ఇంతకుమించి వస్తువులను భోగిలో కాల్చేవాళ్ళని, కాలక్రమేణ ప్లాస్టిక్, ఫైబర్ వచ్చిచేరి కాలుష్యాన్ని పెంచేశాయని, ఇకనైనా మనం కళ్ళు తెరవక పోతే ప్రకృతిలో కాలుష్యం విపరీతమై అనారోగ్యాలకు గురికాక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కె.శ్యాం ప్రసాద్ శశాంక్ మాట్లాడుతూ నవనాగరిక సమాజంలో టైర్లు, ట్యూబులు మామూలుగానే కాలుష్యం అయితే వాటిని భోగిమంటల్లో వేసి మరింత కాలుష్య కర్మాగారాన్ని తయారు చేస్తున్నామని, దీనివల్ల ప్రాణాంతకమైన వ్యాధులు టీబి, క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. బ్లాక్ బోర్డ్ మిత్ర మండలి అధ్యక్షులు నరసాపురం ప్రసాద్ మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు కాలుష్య కోరల్లో చిక్కుకుపోయి ఊపిరితిత్తుల, శ్వాసకోశ, టీబి, నిమోనియా, సిఓపిడి వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని, కావున ఇకనైనా వీటిపై ప్రత్యేక దృష్టి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎంపీ అధ్యక్షులు కోలా రవీంద్రబాబు, పిహెచ్‌పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, షేక్ మహమ్మద్ గౌస్, కె.రామ రాఘవయ్య, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవనాల నిర్మాణానికి కొలతల సేకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో భవనాల నిర్మాణానికి సోమవారం ట్రాన్స్కో సివిల్ ఇంజనీరింగ్ అధికారులు కొలతలు సేకరించారు. ఈ సందర్భంగా ఈఈ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ.. 167-బీజీ జాతీయ రహదారి నిర్మాణంలో గతంలో ఉన్న ఏడీఈ కార్యాలయ భవనం, ప్రహరీ తొలగించారన్నారు. అందులో భాగంగా నూతనంగా ఏడీఈ, ఏఈ, ఈఆర్వో భవనాల నిర్మాణంతోపాటు చుట్టూరా ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. సుమారు రూ. 1.50 నుంచి రూ. 2కోట్ల నిధులతో ఈ భవన నిర్మాణాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు కోటేశ్వరరావు, వై.శ్రీనివాసులు, ఏఈలు కుబుద్దూషా, ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలల తనిఖీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరం, పాత దేవరాయపల్లి గ్రామాలలోని ఉర్దూ పాఠశాలలను జిల్లా అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాపర సామర్థ్యాలను కొన్ని ప్రశ్నల ద్వారా పరిశీలించారు. చదువు ద్వారా జీవితాలకు మెరుగైన బాట వేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సమ్మేటివ్ అసెస్మెంట్-1 మార్కులను ఆన్లైన్లో పొందుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అల్తాఫ్ భగత్, వలి అహ్మద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై కత్తితో దాడి... కేసు నమోదు



**అనంతసాగరం, మేజర్ న్యూస్ :** అనంత సాగరం మండలం ఆమని చిరువెల్ల గ్రామంలో భార్యపై భర్త దాడి చేసి గాయపరిచిన సం ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ బాష మద్యానికి బానిసై నిత్యం భార్య షేక్ నాఫియాతో ఘర్షణకు పాల్పడు తుండేవాడు. విసుకు చెందిన భార్య భర్తను మందలించడంతో అహ్మద్ భాషా కత్తితో దాడి చేశాడు. ఈ ఘట నతో ఆమె చేతికి గాయాలు అయ్యాయి. అక్కడి నుండి తప్పించు కున్న నాఫియా అనంతసాగరం పోలీస్ స్టేషన్కు చేరుకుని ఫిర్యాదు చేసింది. ఎస్ఐ సూర్య ప్రకాష్ రెడ్డి, ఏఎస్ఐ మస్తాన్ గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టి బాష పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## సోమశిల దేవాలయంలో చోరీ యత్నం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల లోని ప్రాజెక్టు వద్ద గల కొండ తిప్పపై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో చోరీ విఫలయత్నం జరిగింది. ఆలయ అర్చకులు యధా విధిగా తెల్లవారుజామున గుడి వద్దకు వెళ్ళగా ప్రధాన తలుపులు పగులు కొట్టి ఉన్నారు. అర్చకులు కొండయ్య శర్మ సోమశిల పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుడి వద్దకు వెళ్లి పోలీసులు పరిశీలనలు చేపట్టారు. ఆలయంలో ఎటువంటివి చోరీకి గురికాలేదని నిర్ధారించారు. ఇప్పటికీ ఈ ఆలయంలో ఇది రెండోసారి సంఘటన జరగడం. ఫిర్యాదు పై విచారణ చేపట్టారు.

# ప్రజలకు మంచి వైద్యం అందించడమే మా లక్ష్యం

## ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ వి.సరస్వతి



**రాపూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు మంచి వైద్యం అందించడమే మా లక్ష్యమని సీహెచ్‌సీ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ వి.సరస్వతి పేర్కొన్నారు. సోమవారం రాపూరు సీహెచ్‌సీ ప్రభుత్వ ఆసుపత్రి నందు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా రాపూరు ఎంపీడీఓ భవాని, రాపూరు పట్టణ టీడీపీ నాయకులు డాక్టర్ గజరా వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాపూరు సీహెచ్‌సీ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ వి.సరస్వతి మాట్లాడుతూ.. మా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఉపయోగపడేలా ఆసుపత్రిని ఎలా అభివృద్ధి చేయాలి, వనరులను ఎలా సమకూర్చుకోవాలి, హాస్పిటల్ అభివృద్ధికి ఎలా దోహదం చేసుకోవాలో పలు విషయాల గురించి చర్చించామని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ భవానికి మాట్లాడుతూ.. హాస్పిటల్ యొక్క సిబ్బంది కొరత, హాస్పిటల్‌లో కొన్ని పరికరాలు కొరత ఉందని వాటిని ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు నర్మదా, హరీష్, నాజమా, సుల్తానా, సుల్తానా, మధు, హెడ్‌నర్స్ దుర్గ భవాని, రాపూరు పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కామాక్షితాయి పరకామణి లెక్కింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం నందు సోమవారం హుండీలు లెక్కింపు కార్యక్రమం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సమక్షంలో హుండీలు తెరిచి భక్తులు శ్రీవార్లకు సమర్పించిన కానుకలను లెక్కించారు. అక్టోబర్ 29 నుండి జనవరి 6,2025 వరకు 68 రోజులకు గాను శ్రీ వార్ల ప్రధాన ఆలయ హుండీలు ద్వారా ఆదాయం రూ.33,24,667 అన్నదానం హుండీలకు రూ. 2,30,057/- భక్తులు శ్రీవార్ల హుండీ ద్వారా సమర్పించారని, బంగారు వస్తువులు 67 గ్రాములు, వెండి వస్తువులు 190 గ్రాములు, అమెరికా డాలర్లు 41 సమర్పించారని ఈ కార్యక్రమంలో ఆర్ కృష్ణ చైతన్య, ఇన్స్పెక్టర్ దేవదాయ శాఖ, కోవూరు, ఎన్.శ్రీధర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి, శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి దేవస్థానం, పూడిపర్తి గ్రామం దేవస్థాన సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి సమక్షంలో శ్రీ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ లెక్కింపులో స్థానిక ఏపీజీ బ్యాంక్ అధికారులు, ఆలయ సిబ్బంది, విద్యాసాగర్ కృష్ణ అధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి తెలిపారు.

# క్రికెట్ పోటీలలో గెలిచిన వారికి బహుమతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో విట్స్ కాలేజీ గ్రౌండ్లో కేసీఏ ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీ నుంచి ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్లు జట్లలో విజయం సాధించిన వారికి సోమవారం కండ్లగుంట మధుబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం మధుబాబు నాయుడు మాట్లాడుతూ.. కావలి పట్టణం క్రీడలకు పుట్టినిల్లుని మొట్టమొదటిసారిగా కేసీఏ ఆధ్వర్యంలో ఉషోదయ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో ఇంత భారీగా క్రికెట్ టోర్నమెంట్‌ని ఏర్పాటు చేసిన కేసిఏ అధ్యక్షులు సిద్దుకు అభినందనలు తెలిపారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో కావలి క్రీడలకు మహర్దశ వస్తుందని జాతీయస్థాయిలో మంచి క్రీడాకారులను తయారు చేసేందుకు తోడ్పడు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగు సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలకు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు అధికంగా తరలి రావాలని సిపిఎం సిఐటియు నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పట్టణంలోని వివిధ కార్యాలయాలు అధికారులను కలిసి సిపిఎం రాష్ట్రం 27వ రాష్ట్ర మహాసభలను పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో జరుగునని ఈ పార్టీ కార్మికుల పక్షాన పార్టీ అని ఈ మహాసభకు కార్మిక కర్షిక ప్రజా సంఘాల నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు వేలాదిగా తల్లి రావాలని ఇంటింటి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేసి ఆహ్వానించారు. అనంతరం మోడీ ప్రభుత్వం నిరంకుశ ధోరణి ప్రజలపై అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వివరిస్తూ రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజ్జంపల్లి ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలోభారత దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాపూలే, ఫాతిమా బేగం జీవిత చరిత్రల గురించి విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు విద్యార్థినులకు అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మూడు బహుమతులను ఇస్తామని అవాజ్ కమిటీ మండల కార్యదర్శి నాయబ్ రసూల్ ప్రకటనలో తెలిపారు కమిటీ సభ్యులు ఫరీద్ బాష అన్వర్ బాలకృష్ణ ప్రధానోపాధ్యాయుడు నాయబ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు..



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి పురాతన చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీ శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కూరపాటి మాలకొండా రెడ్డి (చిన్న) తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని సంబంధించి అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఏ విధంగా చేయాలి, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వతనానికి భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బుజ్జయ్య, సంబోతు మనోహర్ యాదవ్, కమతం చెంచేయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాల స్వామి అవతారంలో రంగనాథుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం, నెల్లూరు నందు పగల్ పత్తు ఉత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం 7వ ఉత్సవం అయిన శ్రీవేణుగోపాల స్వామి అవతారంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి వారు కనివిందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయదాత కీ.శే కొంజేటి సత్యనారాయణ గుప్తా వారసులు, కీ.శే. కొంజేటి రంగయ్య గుప్తా వారసులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన చైర్మెన్ మంచికంటి శ్రీనివాసులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



13వ డివిజన్ కార్పొరేటర్, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున్‌ని వారి కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియచేసిన నెల్లూరు నగర యువత.
**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

# భూగర్భ జలాలు అడుగంటుతున్నాయ్..

## పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలో పరిశ్రమలు అధికంగా రావడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటుతున్నాయని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సభ్యుడు శ్రీరాములు వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. ముత్తుకూరు మండలంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు నీరు లేకపోయినా బోర్లు ద్వారా నీళ్లను తోడేస్తున్నారని దీనివల్ల ఈ ప్రాంతంలో నీళ్లు లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. ముత్తుకూరు మండలంలో ఉన్న పారిశ్రామిక వేత్తలకు, అధికారులకు వాల్టా చట్టం ఉందని మర్చిపోయారని గుర్తు చేశారు. గతంలో పది అడుగుల్లో నీరు వచ్చే ముత్తుకూరు మండలంలో ప్రస్తుతం 70 అడుగులు తవ్విన నీరు చెప్పారు. బోర్ల ద్వారా ప్రైవేటు వ్యక్తులు నీరును తోడేసి పరిశ్రమలకు అమ్మేస్తున్నారని ఆరోపించారు. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంవల్ల పర్యావరణం, వాతావరణ కాలుష్యం పూర్తిగా దెబ్బతింటుందని దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని జరిగిందన్నారు. వారు స్పందించి ఈ ప్రాంతంలో భూగర్భ జలాలను పరిశీలించేందుకు సెంట్రల్ ఎన్విరాన్మెంట్, పొల్యూషన్, భూగర్భ జలాల అధికారులు స్పందించి దీనిపై సమగ్ర రిపోర్టు ను అందించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ఆధారాలతో సహా తీసుకొని రమ్మని పిలవడం జరిగిందన్నారు. ముత్తుకూరు మండలం భూగర్భ జలాలపై సమాచారాన్ని అధికారులకు అందించడం జరుగుతుందన్నారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముత్తుకూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల ఉత్పత్తులు తయారు చేయాలంటే లక్షల గ్యాలరీలు అవసరమని, అయితే ఈ నీళ్లను స్థానికంగా ఉన్న కొంతమంది బోర్లు ద్వారా దొడ్డి దారిన ఒక్క రూపాయి చెల్లించకుండా నీళ్లను తోడేస్తున్నారని ఆరోపించారు. ముత్తుకూరులో ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న వారికి ఒక్కరికి కూడా పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వలేదని చెప్పారు. ఈ సమావేశంలో కురు మండలానికి సంబంధించిన వేణుగోపాల్, కె.నాగయ్య, జయరాం, ముంగర మస్తాన్, వేణుగోపాల్, మధు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ : ఎంఈఓ శ్రీనివాసులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** భవిత కేంద్రంను ఉదయగిరి మండల విద్యా శాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు ఎంపీపీఎస్ ఉదయగిరి దళితవాడ పాఠశాల నందు నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేసి దివ్యాంగులైన విద్యార్థులకు చేస్తున్న ఫిజియోథెరపీని పరిశీలించారు. దివ్యాంగులైన విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి, తాము దివ్యాంగుల అనే భావన విద్యార్థులలో రాకుండా ఫిజియోథెరపీ చేయాలని ఫిజియోథెరపిస్ట్ చాముండేశ్వరికి సూచించారు. తదుపరి ఫిజియోథెరపీ పరికరాలను పరిశీలిస్తూ డిసెంబర్ 19వ తేదీన వెంకటాచలంలోని సిఆర్పి సెంటర్ నందు జరిగిన దివ్యాంగ విద్యార్థుల పారా ఒలంపిక్స్ నందు పరుగు పందెం లో ద్వితీయ బహుమతి సాధించిన ఎస్‌డి యాకోబ్‌ను అభినందించారు. మాసాయిపేట మెయిన్, ఉర్దూ, హరిజనవాడ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని ప్రధానోపాధ్యాయురాలు జి.అనురాధ, షేక్ అర్షియాను అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పరిశీలిస్తూ భోజనం ఇంకాస్త రుచికరంగా చేయాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల గణిత విషయ సామర్థ్యాలు తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని 5వ తరగతి విద్యార్థి గోవర్ధన్‌ను అభినందించారు.

### కండలేరు జలాశయం వరద కాలువ

# విస్తరణలో నిలిపివేసిన పనులు ప్రారంభించాలి

## బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, తెలుగు గంగ పర్యవేక్షకు ఇంజనీర్ రాధాకృష్ణమూర్తికి విజ్ఞప్తి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కండలేరు జలాశయం వరద కాలువ విస్తరణలో నిలిపివేసిన పనులు ప్రారంభించాలని, పెండింగ్‌లో ఉన్న ముంపు పునరావాస కేంద్రాలు నిర్మించాలని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, తెలుగు గంగ పర్యవేక్షకు ఇంజనీర్ రాధాకృష్ణమూర్తికి విజ్ఞప్తి చేశారు. సోమశిల నుండి కండలేరుకు నీటిని తీసుకువచ్చే వరద కాలవను 12వేల క్యూసెక్కుల నుండి 24వేల క్యూసెక్కులకు విస్తరించేందుకు పనులు ప్రారంభించి అర్ధాంతంగా నిలిపివేశారు. 1300కోట్లు విలువచేసే ఈ పనులను వెంటనే ప్రారంభించాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. రేగడిపల్లి దాచురు రత్నాపురం గ్రామాల పునరావాసానికి చాటగుట్లలో 50 ఎకరాల భూమి కేటాయించారు. వైసీపీ ప్రభుత్వం ఆ పునరావాస కేంద్రాన్ని అడ్డుకోవడంతో స్థానికులు ఆ భూమిపై అభ్యంతరాలు తెలిపి ఉన్నారు. వారు అభ్యంతరాలు పరిష్కరించి ముంపు గ్రామాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాంకురు పునరావాస కేంద్రం స్మశాన స్థలం అయినందున 112 కుటుంబాలు అందులో జీవించేందుకు సిద్ధంగా లేరు. వారికి ప్రత్యామ్నాయ భూమిలో పునరవాసం కేంద్ర ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నెల్లూరు కండలేరు పునరావాస కేంద్రంలో కేటాయించిన స్థలంలో 150 అంకణాలు ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ భూమిని రక్షించాలని ఎస్సీ దృష్టికి రమేష్ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, నీలిశెట్టి లక్ష్మణరావు, నారాయణ యాదవ్, ప్రభాకర్ యాదవ్ కళ్ళు భాస్కర్, ముని సురేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ నుడా డైరెక్టర్ షేక్ ఖాజావలిని పరామర్శించిన మేయర్ స్రవంతిజయవర్ధన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మాజీ నుడా డైరెక్టర్ షేక్ ఖాజావలి సతీమణి, గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం తుదిశ్వాస విడవగా, నెల్లూరు బాలాజీ నగర్‌లోని వారి నివాసంలో ఖాజావలిని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిజయవర్ధన్ దంపతులు సోమవారం పరామర్శించారు.

## సిటీ వైసీపీ కార్యాలయంలో పండుగ వాతావరణం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 54వ డివిజన్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఖయ్యూం, ఖాజా బాబా, కరీముల్లా ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కార్యకర్తలు కలిసి సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నూతన సంవత్సరంలో రాజకీయంగా ప్రజలకు మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఇంతియాజ్‌కు డాక్టరేట్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త మదీనా వాచ్ కంపెనీ అధినేత షేక్ ఇంతియాజ్‌కు అమెరికా విశ్వవిద్యాలయం, అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ సహకారంతో సామాజిక సేవలో డాక్టరేట్‌ను అందుకున్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నెల్లూరులో గత 15 సంవత్సరాలుగా తాను అందించిన అసాధారణ సేవలకు ప్రతిష్టాత్మక ప్రస్కారం ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ గౌరవాన్ని పుదుచ్చేరి శాసనసభ స్పీకర్ సెల్వం, హోం మంత్రి, విద్య, విద్యుత్తు, వాణిజ్యం, పరిశ్రమల మంత్రి ఏ నమశ్శివాయం, జిల్లా న్యాయమూర్తి, జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షుడు ఎస్ మౌట్టు వెల్, అమెరికా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ ప్రోటీమా మధు కృష్ణన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందన్నారు. తాను సమాజానికి చేసిన విశేషమైన కృషిని ఈ గౌరవం ప్రతిబింబిస్తుందన్నారు.

## మాజీ సీఎంని కలిసిన బీజేపీ నేత



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం నెల్లూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనని బీజేపీ జిల్లా యువనాయకులు డాక్టర్ మహేంద్ర యాదవ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. కిరణ్ కుమార్ రెడ్డి ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడటం చాలా సంతోషదాయకమని డాక్టర్ అన్నారు. భవిష్యత్‌లో కిరణ్ కుమార్ రెడ్డి లాంటి అనుభవం ఉన్న నేతల కృషితో బీజేపీ ఆంధ్రప్రదేశ్‌లో బలపడబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాజీ సీఎంను కలిసిన పట్టాభి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొన్ని విషయాలను చర్చించుకున్నారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలపై కాసేపు అడిగి తెలుసుకున్నారు.

## డాబాపై ఎక్సైజ్ పోలీసులు దాడులు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని కొండాయపాలెం రోడ్డు లోని డాబా నందు అనుమతి లేకుండా కొంతమందితో మద్యాన్ని సేవిస్తుండగా నెల్లూరు ఎక్సైజ్ వన్ టౌన్ ఎస్ఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. నిర్వాహకుడు వెంకట సురేంద్ర రెడ్డి అను వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. డాబా హోటల్లో ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా మద్యాన్ని విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయకట్టు రైతులతో సమావేశం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పొన్నెబోయిన చెంచురామయ్య (గండిపాలెం) జలాశయ కమిటీ చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయకట్టు దారుల సమావేశం నిర్వహించారు. 11 మంది సాగునీటి సంఘాల కమిటీ మెంబర్లతో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి పొన్నేబోయిన చెంచల బాబు పాల్గొని మాట్లాడుతూ.. దివంగత ఎమ్మెల్యే పొన్నేబోయిన చెంచురామయ్య నిర్మించిన గండిపాలెం జలాశయం నాడు ఎంతో మందిపేద రైతులకు సాగునీరు పుష్కలంగా లభించేదన్నారు. సంవత్సరంలో రెండు పంటలు పండించి 4వేల మంది రైతులు జీవించేవారన్నారు. నాటి వైసిపి ప్రభుత్వం హయంలో రిజర్వాయర్ను పూర్తిగా విస్మరించారన్నారు. అందుకు ప్రతిఫలంగాకుడి, ఎడమ కాలవలు మూసకపోవడంతో వరికుంటపాడు, ఉదయగిరి ప్రాంతాల రైతులకు సాగునీరు అందక భూములు బీడులుగా మారాయన్నారు. ప్రస్తుతం గండిపాలెం రిజర్వాయర్‌లో 21 అడుగుల నీటి సామర్థ్యం మెండుగా ఉందని సాగునీటి కాలువలు మరమ్మతులు చేస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. ఆయుకట్టు రైతులు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో సంప్రదించి రైతులను ఆదుకునేందుకు మరమ్మతులకు గురైన కుడి, ఎడమ కాలువలను రిపేరు చేయించి ఆయుకట్టు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డిఈ చంద్రమౌళి, మండల కన్వీనర్ బయన్న యాదవ్, వైస్ చైర్మన్ రమణారెడ్డి, నల్లిపోగు రాజా లతోపాటు ఈ ప్రాంత ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# వికలాంగులను అవమానించడం సరికాదు




**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణం దివ్యాంగులు నివేశ స్థలాల కొరకు సచివాలయం సిబ్బంది వద్దకు వెళ్ళగా సిబ్బంది వారిని సచివాలయం చుట్టూ తిప్పుకుంటూ వారు ఇచ్చిన అర్జీలను తీసుకోవట్లేదని టీడీపీ విభజన ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు తెలిపారు. సచివాలయం సిబ్బందికి ఎలా అప్లై చేయాలో తెలియకపోతే వికలాంగుల కాలనీ ప్రెసిడెంట్ సిబ్బందితో మాట్లాడి వారికి అప్లై చేయు విధానాన్ని చెప్పినప్పటికీ కూడా వారిని సచివాలయం చుట్టూ తిప్పి వాడిని అవమానించడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. ఉన్నతాధికారులు దివ్యాంగులకు నివేశ స్థలాల విషయంలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రళయ కావేరి రాజు మరియమ్మ, కోడూరు సోమయ్య, మాలకొండయ్య, సుబ్రహ్మణ్యం, శెట్టిపల్లి రామయ్య, బాష తదితరులు ఉన్నారు.

# తెలుగు భాష అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు అభినందనీయం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు భాష అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను అభినందిస్తున్నామని శ్రీ తిక్కన్న మహాకవి లలిత కళా పీఠం అధ్యక్షులు శిరోమణి శర్మ అన్నారు. సోమవారం ఆదిశంకర ధ్యాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్ర తెలం గాణ రాష్ట్రాలలో తెలుగు భాషాభివృద్ధికి తీసుకునే చర్యలు అభినందనీ యమని, తెలుగు భాషాభివృద్ధికి రెండు రాష్ట్రాలు మాతృభాషలోనే విద్యా భ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాలలో దేశాలలో, తెలుగు వారి కోసం, ప్రత్యేక భాష కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలుగు భాష చదివేవారికి ఉద్యోగాలలో, ఉన్నత చదువుల్లో, ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాషను ప్రోత్సహించెందుకు స్వచ్ఛంధ సంస్థలు, అధికారులు, ఉపా ధ్యాయులు, ప్రభుత్వానికి, పూర్తిగా సహకరించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగు భాష అభివృద్ధికి, కృషిచేసిన, చల్లంచర్ల భాస్కర్ రెడ్డి, నెల్లూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ, తెలుగు



భాష ఉద్యమ నేత కొండమ్మ, చీమకుర్తి వెంకటేశ్వరరావు, నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జయప్రకాష్, ఫాతిమా, మైపాడు రాజా, సుభద్రా దేవి, అరుణ సందడిలను ఘనంగా సత్కరించారు.

# సరికొత్త శోభ సంతరించుకున్న నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ప్రముఖులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమం అత్యంత కోలాహలంగా కొనసాగుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాన నేతల రాకతో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొత్త శోభను సంతరించుకుంది. నెల్లూరు జిల్లా వ్యాప్తిగా పలు ప్రాంతాల నుండి విచ్చేసి, శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త, అధికారంలో లేనప్పుడు పార్టీ తిరిగి పూర్వ వైభవం సంతరించుకునేందుకు చేస్తున్న సేవలను, శ్రమను గుర్తించి, భవిష్యత్తులో వారందరికీ అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసానిచ్చిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి.

## వైఎస్సార్ టీఏ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరి, క్యాలెండర్‌ను ఆత్మకూరులోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి క్యాంపు కార్యాలయంలో సోమవారం వైయస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, డాక్టర్ వింగ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ప్రణీత్, పట్టణ వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ టీఏ రాష్ట్ర కార్యదర్శి మెట్టుకూరు సుబ్బారెడ్డి డాక్టర్ ఆదిశేషయ్య, డాక్టర్ ప్రణీత్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీఏ అనంతసాగరం అధ్యక్షులు ఎన్.శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.డానియేల్, జిల్లా కమిటి సభ్యులు ఏ.సురేష్‌లతోపాటు మాజీ సిండికేట్ ఫార్మర్స్ సొసైటి చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, నాయకులు నోటి వినయ్ కుమార్‌రెడ్డి, ఆంధ్రా సుబ్బారెడ్డి, బాలఅంకయ్య, తోడేటి అశోక్, కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి కలిసిన సుబ్బారెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్‌ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి నేతాజీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 45వ డివిజన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోహన్, రమణ, బాలయ్య, వాసు, రత్నం, సుధాకర్, సుబ్రహ్మణ్యం రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, ముజీబ్‌తో పాటు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన టీడీపీ కార్యాలయం ప్రారంభం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్, ఫత్తేఖాన్ పేటలో పిండి సురేష్ ఏర్పాటు చేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ తదితరులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. 36వ డివిజన్‌లో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజల గుండెచప్పుడుగా పనిచేయాలని, ఈ డివిజన్లో ప్రజలకు ఎవరికైన కష్టం, బాధ, ఆపద వస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు మనకు అండగా ఉంటారు అనే భరోసా కల్పించాలని. 36వ డివిజన్ చాలా పెద్దప్రాంతం. సామాన్య, మధ్యతరగతి, పేద కుటుంబాలు ఎక్కువగా నివసించే ప్రాంతం. ఈ ప్రాంత ప్రజలందరికి ఈ కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉండేవిధంగా ఉండాలన్నారు. 36వ డివిజన్లో ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఫత్తేఖాన్ పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఉంది. అక్కడికి వెళితే మనకు సమాధానం చెబుతారు, పరిష్కారం దొరుకుతుంది అనేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వేదిక కావాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

# గుంతలు లేని రోడ్లుగా.. రూరల్ నియోజకవర్గం

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికలవరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత రాజకీయ జెండాలు లేకుండా అభివృద్దే అజెండాగా పనిచేద్దామని, వేల కోట్ల కోటీశ్వర్లు నామీద పోటీ చేసి కోట్ల రూపాయలు కుమ్మరించినా నిరంతరం ప్రజల మధ్య ఉండే నన్ను మీ ఇంటి బిడ్డగా ఆదరించి, భారీ మెజారిటీని అందించారని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్ లోని ఫత్తేఖాన్ పేట మెయిన్ రోడ్డు నిర్మాణ పనులకు 68 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, స్థానిక కార్పొరేటర్ పిండి శాంతిశ్రీ మరియు టీడీపీ నాయకులు పిండి సురేష్ తదితరులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో 36వ డివిజన్‌కు అభివృద్ధి పనులకు కోటి రూపాయల నిధులను కేటాయిస్తాం. భవిష్యత్తులో ఈ డివిజన్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తామని, వేల కోట్ల కోటీశ్వర్లు నామీద పోటీ చేసి కోట్ల రూపాయలు కుమ్మరించినా



నిరంతరం ప్రజల మధ్య ఉండే నన్ను మీ ఇంటి బిడ్డగా ఆదరించి, భారీ మెజారిటీని అందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి ఊరందూరు సురేంద్ర బాబు, టీడీపీ నాయకులు పూడి ఆనంద్, బాపనపల్లి శశిధర్, గజార నరేష్, చెంగలపట్టు శేఖర్, సమాధి సతీష్ యాదవ్, నుత్తు సింహాచలం, సుగుణా రెడ్డి, శ్రీధర్, షణ్ముగం, సుబ్బయ్య, ధనుంజయ, అనిల్, చైతన్య, జనసేన పార్టీ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, చిత్తలూరు సుందర రామిరెడ్డి, జమీర్, బీజేపీ నాయకులు ఫణి రాజ్, మల్లి రవి, మూర్తి, నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు చెయ్యడంలో ఆర్యవైశ్యులు ముందుంటారు

## - నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అర్యవైశ్యుల జోలికి ఎవరొచ్చినా చూస్తూ ఊరుకోనని.. వారికి అండగా ఉంటానని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వారు కూడా ముందుకొచ్చి పార్టీకి అండగా నిలిచారని వెల్లడించారు. వైసీపీ గూండాలను సమర్దవంతంగా ఎదుర్కొనేందుకు అనేకమంది ఆర్యవైశ్యులు తనకు నైతికంగా మద్దతిచ్చారని వెల్లడించారు. అర్బన్ ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దుప్పట్ల పంపిణీలో కోటంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకి ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 500 మందికి కోటంరెడ్డి చేతులు మీదుగా దుప్పట్ల పంపిణీ జరిగింది. అనంతరం కోటంరెడ్డి మట్లాడారు.. ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారని.. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగ పడే సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని అన్నారు. వారికి ఎవరు ఇబ్బంది పెట్టినా.. ఊరుకోనని.. వారికి అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. అందరి సహకారంతో గత ఐదేళ్లు పార్టీని బతికించు కున్నామన్నారు. తల్పగిరి రంగనాథస్వామి ఆలయ చైర్మన్ విషయాన్ని మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేసిన కోటంరెడ్డి చైర్మన్ పదవి ఆర్యవైశ్యులకు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొండా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఐదేళ్లు నెల్లూరు సిటీలో పార్టీ బతికించిన నేత కోటంరెడ్డి అన్నారు. ఆయన అండగా ఉండటం వల్లే వైసీపీకి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నేతలు సేగు షణ్ముఖరావు, కోట గురుబ్రహ్మం, గాదంశెట్టి హేమంత్, తులసి శ్రీకళ, కొండ శిరీష, కోట సత్యం, ఆర్‌కేటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజూ లక్ష ఉపాధిహామీ పనిదినాలు లక్ష్యంగా పనిచేయండి

- మంజూరైన ప్రతి సిమెంటు రోడ్డు వేగంగా పూర్తి కావాలి
- ఎస్‌టిలకు ఆధార్‌కార్డులు ఇప్పించడం మన కనీస బాధ్యత
- మార్చిలోగా గృహనిర్మాణాల పూర్తికి చర్యలు
- పీఎం సూర్యఘర్ యోజనపై అవగాహన కల్పించండి
- వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఉపాధిహామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్‌ఆర్ శంకరన్ హాల్లో ఉపాధిహామీ, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్, పంచాయతీ రాజ్ సీసీ రోడ్ల గ్రౌండింగ్, ఎంఎస్‌ఎంఈ సర్వే, ఎస్టీలకు ఆధార్‌కార్డుల జారీ, పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొదల్కెన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని, ప్రతి రోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిసి రోడ్లు, కెటిల్ షెడ్ల నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలలో చేపట్టిన మంచినీటి వసతి సౌకర్యం, టాయిలెట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మార్చిలోగా 10369 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, ఈ మేరకు హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. హౌసింగ్ లేఅవుట్లలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. సిమెంటు, ఇసుకకు ఎటువంటి ఇబ్బంది లేదని, బిల్లులు కూడా సకాలంలో మంజూరవుతున్నాయని చెప్పారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సిసి రోడ్లను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, అలాగే సిమెంటురోడ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినా కూడా ఇంకా మొదలుపెట్టని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రోడ్డు నిర్మాణం కూడా మొదల్కె పనులు వేగంగా జరగాలని ఆదేశించారు. ఆధార్ కార్డులు లేక ఎటువంటి ప్రభుత్వ రాయితీలు పొందలేకపోతున్న ఎస్‌టిల పట్ల మానవతాదృక్పథంతో వ్యవహరించాలని, వారికి ఆధార్‌కార్డులు ఇప్పించడం మన కనీస బాధ్యతగా భావించాలని కలెక్టర్ అన్నారు. నాన్ అవైలబులిటీ, ఎల్‌ఆర్‌బిడి సర్టిఫికెట్లు ఇచ్చి బర్త్ సర్టిఫికెటు మంజూరు చేయాలన్నారు. పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజూ ఒక్కొక్క సెక్షన్ పరిధిలో 5 దరఖాస్తులు చేయించాలన్నారు. రిజిస్ట్రేషన్, వెండర్ సెలక్షన్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్, సబ్సిడీ మెదల్కెన దశలను పక్కాగా అమలు చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో హౌస్ హోల్డ్ సర్వే, ఎంఎస్‌ఎంఈ సర్వేను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. హౌస్‌హోల్డ్‌లో మిస్సయిన సుమారు 40వేల మంది విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సమీప సచివాలయ సిబ్బంది సహకారంతో మ్యాపింగ్ చేయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌వో ఉదయ భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, హౌసింగ్, డ్వామా, డిఆర్‌డిఎ పిడిలు వేణుగోపాల్, గంగాభవాని, నాగరాజ కుమారి, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు విజయన్, వెంకట రమణ, డిఎం అండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమలశాఖ జిఎం మారుతీ ప్రసాద్, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ఆరా..

### - గాయపడ్డ విద్యార్థిని ఫోన్లో పరామర్శించిన ఎమ్మెల్యే

**బుచ్చిరెడ్డి పాళెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం మండలం మినగల్లు వద్ద రోడ్డు వద్ద సోమవారం స్కూల్ బస్సు ప్రమాదానికి గురవడంపై కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆరా తీశారు. ప్రమాదంలో గాయపడిన పిల్లల ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తీవ్ర గాయాల పాలైన క్రాంతి సందేశ్ అనే విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై విద్యార్థి తండ్రి రమేష్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. బస్సులో ప్రయాణిస్తున్న 25 మంది విద్యార్థులు సురక్షితంగా ఉన్నట్టు ఆమె తెలిపారు. ఏదైనా అత్యవసరం అయితే తనను సంప్రదించాలని, అన్ని వేలలా అందుబాటులో ఉంటానని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మాజీ సీఎంను కలిసిన బీజేపీ నేత కంది



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని సోమవారం నెల్లూరులో ఆత్మకూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కంది మల్లికార్జున రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కిరణ్ కుమార్ రెడ్డిని మల్లికార్జున రెడ్డి శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఆత్మకూరు నియోజవర్గంలో పార్టీ పరిస్థితి తదితర అంశాల గురించి ఇరువురు చర్చించుకున్నారు. పార్టీని బలోపేతం చేయాలని, పటిష్ట పరచాలని కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

## అభివృద్ధి పనులపై కమిషనర్‌తో చర్చ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలకు సంబంధించి నెల్లూరు నగర కమిషనర్ సూర్యతేజతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు చర్చించారు. సానుకూలంగా స్పందించిన నగర కమిషనర్ ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసంలో పాండిచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. **నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని నెల్లూరులోని వారి నివాసంలో రాష్ట్ర డీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్‌తో కలసి మైపాడు గ్రామానికి చెందిన మత్స్యకార నాయకులు మల్లి, కళ్యాణ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

# తమ సమస్యలకు పరిష్కార మార్గం చూపండి..

### అడిషనల్ ఎస్పీకి బాధ్యతలు మొర

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** తమ సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని పలువురు బాధితు లు జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్యకు మొరపెట్టుకు న్నారు. స్పందించిన ఆమె పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ 71 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని.. :** నవాబుపేట పరిధికి చెందిన వ్యక్తి.. తన తల్లి ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు, ఆమె మరణానికి కొందరు వ్యక్తులు కారణం అయినట్లు, లోతుగా దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని విన్నవించారు. అదేవిధంగా ఏఎస్ పేట పరిధికి చెందిన మహిళ, తన అత్తమామలు వేధిస్తుంటే కేసు నమోదు చేయగా, కేసు విత్‌డ్రా చేసుకోవాలని, లేని పక్షంలో చంపుతామని బెదిరిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. పొదలకూరు పరిధికి చెందిన వృద్ధురాలిని, తన చిన్న కుమారుడు ఆస్థి కోసం వేదిస్తూ, తల్లిదండ్రులు చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి ఆస్థి కాజేయాలని ప్రయత్నిస్తున్నాడని, దర్యాప్తు



జరిపి న్యాయం చేయాలన్నారు. కావలి పరిధికి చెందిన వ్యక్తి, అదే ప్రాంతానికి చెందిన శారదమ్మ అనే మహిళ అధిక వడ్డీలు కట్టించుకుంటూ, ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తూ, తన మనషులతో బెదిరిస్తూ ఇబ్బంది పెడుతున్నట్లు ఫిర్యాదు చేసారు. వెంకటాచలం పరిధికి చెందిన మహిళ, తన కూతురు తప్పిపోయినట్లు, ఆచూకీ కనుగొని అప్పగించాలని వేడుకున్నారు. కలిగిరి పరిధికి చెందిన మహిళను, తన భర్త చెడు వ్యసనాల కు బానిసై వేదిస్తున్నాడని, ఇంటి నుండి గెంటివేసారని, అదేవిధంగా బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళను, భర్త అత్తమామలు నిత్యం వరకట్న వేధింపులకు గురి చేస్తున్నారని, కౌన్సెలింగ్ నిర్వహించి కాపురాన్ని చక్కదిద్దాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, రామారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## బాలికలకు సైకిళ్ల పంపిణీ




**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం యల్లాయపాలెంలోని జడ్పీ హైస్కూల్‌లో సోమవారం నెల్లూరు జిల్లా ఎస్‌బీఐ రీజనల్ కార్యాలయం వారిచే పాఠశాలలో చదువుతున్న చురుకైనా, ఆర్థికంగా వెనుకబడిన్న (తల్లి లేదా తండ్రి లేనివారు) 6 నుంచి 10 తరగతుల బాలికలు 10 మందికి దాదాపు లక్షరూపాయలు విలువచేసే 10సైకిళ్లను ఉచితంగా ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ అయిన ఎన్.శ్రీనివాసరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థినీల చదువు ఆవశ్యకత గురించి వివరిస్తూ మరింత బాగా చదువుకుంటే ఉన్నత చదువులకు మరింత సహాయం బ్యాంకు నుంచి అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శ్రీ సురేష్ మేశ్రమ్, ఉదయ్ కిషన్ గారు, లక్ష్మీప్రసన్న, బాబు ప్రసాద్, మండల ఎంఈఓ వసంత కుమారి, ప్రధానోపాధ్యాయుల శ్రీ మోహన రామలింగయ్య, నెల్లూరు జిల్లా పీఆర్‌టీయు ప్రధానకార్యదర్శి నాటకం తిరుమలయ్య, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని నెల్లూరు లోని వారి నివాసంలో నిడి ముసలి పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొండ్ల పూడి శ్రీనివాసరెడ్డి, ఎల్లం వెంకురెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

### ఫైరు చుస్తే రైతు కల్లలో నీరు

# పెట్టుబడులు వస్తాయో లేదోనని దిగులు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఈ ఏడాది ముందస్తుగా చెరువులు, వాగులు జలకల సంక్రమించుకోవడంతో అన్నదాతలు ఎంతో ఉత్సాహంగా సాగుకు సిద్ధమ య్యారు. మంచి దిగుబడులు వచ్చి లాభాలు వస్తాయన్న ఆశతో అప్పులు తెచ్చి మరి భారీగా ఖర్చు పెట్టారు. పొలాల్లో దుక్కులు నాటినుండి నారు మళ్ళు సిద్ధం చేసుకుని నాట్లు వేసుకొని పంట పొలాలను పచ్చగా తీర్చిదిద్దారు. గత నెల డిసెంబర్ లో ఎడతెరిపి లేని వర్షాలతో నాటిన 20 రోజులకే పైరు ఎదుగుదల లేకుండానే విన్ను తీసే పరిస్థితి వచ్చింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### వాతావరణం అనుకూలించలేదు

**బి. శైలజ మండల వ్యవసాయ అధికారిని జలదంకి**

గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల పంటల సాగు చేసిన పైరులకు ఎండ తగలకపోవడంతో వరి పంటలు ఎదుగుదల లోపించింది. కొంత మంది రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించకుండా ఫాస్పేట్ ఎరువులను అధికంగా వాడి పెట్టుబడి వ్యయం పెంచుకుంటున్నారు. ఎదుగుదల లేకుండా వెన్ను తీసే పొలాలను నీరు లేకుండా ఆరబెట్టి యూరియా, పటాస్ పిచికారి చేయడం వల్ల పైరుకు పిలకలు ఏర్పడతాయి తద్వారా వెన్ను కూడా సక్రమంగా వస్తుంది. దీంతో పంట దిగుబడి కూడా పెరుగుతుంది. అధిక వర్షాల వల్ల కొంతమేర పైరుకు ఇబ్బందులు తలెత్తిన మాట వాస్తవమే రెండు నియోజకవర్గాల్లో అధిక శాతం వరి పంట సాగు చేసి ఉన్నారు. పంటలను పరిశీలించి సాగుపై ప్రత్యామ్నాయ సూచనలు అందిస్తున్నమ్ నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం.

### ఈ ఏడాది లక్షల ఎకరాల సాగు

సోమశిల, కావలి కాలువ పరిధిలో కావలి, ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో 52 చెరువులు, 18 మేజర్ మైనర్ కాలువల ద్వారా జలదంకి దగదర్తి





బోగోలు, కావలి మండలాల్లో సుమారు 1.50లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. స్వల్ప కాలిక రకాలైన ఆర్ఎన్ఆర్ 1.5048 (తెలంగాణ మసూర), కెఎన్ఎం-1638 వరి రకం విత్తనాలు పంట కు వేశారు. వీటి పంట కాలం 120 రోజులు అయితే పైరు నాటిన నుండి భారీ వర్షాలు కురవడంతోపాటు చల్లటి వాతావరణం నెలకొంది. దీంతో వరి నాటిన 20 నుండి 25 రోజులకే ఫైర్ ఎదుగుదల, పిలకలు లేకుండా వెన్ను తీస్తూ తెగుళ్లు వచ్చాయి. రైతులు ఈ పరిస్థితి చూసి తమ పొలాల్లోకి వెళ్లి పంటలు చూసి కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి వచ్చింది. పంటలు గింజ లేకుండానే ఏ న్ను వచ్చి రాలి పోతుండడంతో ఈసారి నష్టం తప్పేదేలే అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క పంటను చూసి కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతుకు మరొకపక్క ఎరువుల ధరలు పురుగుమందులు ధరలు చూసి కుదేల్ అయిపోతున్నారు. భారీ పెట్టుబడులు పెట్టి చివరకు తమకు ఏమి మిఘాలక పోతుడడండంతో తమ పరిస్థితి అగమ్య గోచరక తయారైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి పంట నష్టపోకుండా చూడడంతోపాటు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

### ఈ ఏడాది పంటలలో నష్టపోవాల్సి వస్తుంది



**రాజశేఖర్ రెడ్డి రైతు జలదంకి**

ఈ ఏడాది సకాల వర్షాలు కురవడంతో నాకున్న 8ఎకరాల్లో వరి పంట సాగు చేశా ఇప్పటికే ఎకరాకు 35వేల వరకు పెట్టుబడి పెట్టా అనంతరం ఎడతెరిపి లేని వర్షాలకు నేను నాటిన ఎనిమిది ఎకరాలకు పైరు పిలకలు ఏర్పడకుండా, ఎదుగుదల లేకుండానే నాటిన 20 రోజులకే ఏన్ను తీసింది. ప్రతి ఏడాది ఎకరాకు 40 బస్తాల దిగుబడి వచ్చేది. ప్రస్తుతం 15 బస్తాలు కూడా వస్తాయో లేదో అని అనిపిస్తుంది. కష్టపడి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన నష్టం తప్పేల లేదు అంటూ నష్టపోయిన తనలాంటి ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి.